సాక్షి అన్నమయ్య జిల్లా

శుక్రవారం । 25 । అక్టోబర్ । 2024

I



కాపర్ దొంగలు.. రైతుల బెంబేలు

ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే రైతులకు కేబుల్ వైర్‌ల చోరీలతో కంటి మీద కునుకు లేకుండా పోతోంది. రోజుకో ప్రాంతంలో చోరీ జరుగుతోంది. -IIలో



ఎర్రచందనం దుంగలు స్వాధీనం

సిద్దవటం రేంజ్ గొల్లపల్లె బీటులోని సాలు పెంట అటవీ ప్రదేశంలో గురువారం 14 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. -IIలో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.360	రూ.400
రెండోరకం	రూ.240	రూ.356

మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 283 మెట్రిక్ టన్నులు



పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	490	490
సీబీ	-	-

మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 213.780 కిలోలు



న్యూస్‌రీల్

భారీగా డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

కడప సెవెన్‌రోడ్స్/రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం గురువారం 37 మంది డిప్యూటీ తహసీల్దార్లను వివిధ జిల్లాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ సీఆర్‌డీఏలో యూనిట్ 8–14 స్పెషల్ డీసీ అండ్ సీఏగా పనిచేస్తున్న ఎం.విశ్వేశ్వరనాయుడును కడప డీఆర్‌ఓగా నియమించారు. ఇక్కడ డీఆర్‌ఓగా పనిచేస్తున్న గంగాధర్‌గౌడ్‌ను బాపట్ల డీఆర్‌ఓగా నియమించారు. కర్నూలులో పనిచేస్తున్న కె.మధుసూదన్‌రావును అన్నమయ్య జిల్లా డీఆర్‌ఓగా నియమించారు. ఇక్కడి డీఆర్‌ఓ సత్యనారాయణను అనకాపల్లి డీఆర్‌ఓగా పోస్టింగ్ ఇచ్చారు. డిప్యూటీ కలెక్టర్ ఎ.శ్రీనివాస్‌ను రాయచోటి ఆర్డీఓగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న రంగస్వామిని జీఏడీలో రిపోర్టు చేయాలని సూచించారు. కడప స్పెషల్ కలెక్టర్ పీఏగా పనిచేస్తున్న జి.శ్రీనివాసులును గుంటూరు డీఆర్‌ఓగా నియమించారు.

ఆలయ కమిటీ సభ్యులను విచారించిన ఈఓ



రికార్డులను పరిశీలిస్తున్న ఎండోమెంట్ అధికారి విశ్వనాథ్

రాజంపేట టౌన్: పట్టణంలోని శ్రీవీరచౌడేశ్వరీదేవి ఆలయ కమిటీ సభ్యులను దేవాదాయశాఖ జిల్లా అధికారి సి.విశ్వనాథ్ గురువారం విచారించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణానికి చెందిన కల్లె రాజ్యం అనే మహిళ చౌడేశ్వరీదేవి ఆలయానికి చెందిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, అలాగే భక్తులు అమ్మవారికి సమర్పించే నగదు, బంగారు, వెండి వస్తువులకు రసీదు ఇవ్వకుండా తీసుకోవడం, వస్తువులను అమ్ముకోవడం వంటివి జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్లు విశ్వనాథ్ తెలిపారు. కమిటీ సభ్యులు తమకు రికార్డులు సమర్పిస్తే పరిశీలించి నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు.

కడపలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

కడప సెవెన్‌రోడ్స్: కడపలో నవంబర్ 10వ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితిసింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణ ఏర్పాట్లపై రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ పునీత్ కుమార్, జిల్లా ఎస్పీ కె.ప్రకాష్ బీసీ బాబు, రిక్రూట్‌మెంట్ మెడికల్ ఆఫీసర్ మేజర్ అమర్‌దీప్ కుమార్, డీఆర్వో గంగాధర్‌గౌడ్, ఇతర అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ ఆర్మీలో జాయిన్ అయ్యే వారికోసం ఇప్పటికే రాత పరీక్ష పూర్తయి అందులో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ టెస్టులు నిర్వహించేందుకు కడప నగరంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్ఏ) స్టేడియం ఇందుకు వేదికగా మారనుందన్నారు. ఈ రిక్రూట్మెంట్ ర్యాలీ ఫిజికల్ టెస్టుకు రాష్ట్రంలోని కర్నూలు, నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. వారందరికీ కనీస, మౌలిక సదుపాయాలను కల్పించడంలో కడప నగర పాలక సంస్థ ప్రత్యేక ఏర్పాట్లను చేయాల్సి ఉందన్నారు. అనంతరం వారు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్న జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానం, ఇండోర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు.

వైవీయూ సీడీసీ అసోసియేట్ డీన్‌గా గంగయ్య



డా. గంగయ్యకు నియామక పత్రాన్ని అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. బి. గంగయ్యను కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ అసోసియేట్ డీన్‌గా నియమించారు. గంగయ్యకు గురువారం వీసీ ఛాంబర్‌లో వైస్ చాన్సలర్ ఆచార్య కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ నియామకపు ఉత్తర్వు అందజేశారు. అధ్యాపకులు ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య కేఎస్‌వి కృష్ణారావు పాల్గొన్నారు.

పరీక్షల నియంత్రణాధికారిగా కృష్ణారావు

వైవీయూ పరీక్షల నియంత్రణ అధికారి (కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్)గా రసాయన శాస్త్ర శాఖ ఆచార్యులు కె.ఎస్.వి. కృష్ణారావు నియమితులయ్యారు. ఆచార్య కృష్ణారావుకు గురువారం వీసీ ఆచార్య కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి. పద్మ నియామకపు ఉత్తర్వులు అందజేశారు.

పల్లె ప్రగతికి బ్రేకులు!

- మొదలై ఆగిపోయిన రూ.316 కోట్ల పనులు
- ప్రారంభానికి నోచుకోని రూ.142 కోట్ల పనులు
- ఈ నిధులు మురిగిపోయినట్టేనా?
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జిల్లాకు రూ.1,163 కోట్లు మంజూరు
- టీడీపీ ప్రభుత్వం రాకతో అభివృద్ధిపై నీలినీడలు



తంబళ్లపల్లె మండలం ఎద్దులవారిపల్లెలో అసంపూర్తిగా ఆగిపోయిన సచివాలయం, ఆర్‌బీకే భవన నిర్మాణాలు

2019-24 మధ్య అభివృద్ధి నిధులు

మంజూరైన పనులు: 4,910
నిధులు: రూ.1,163.36 కోట్లు
పూర్తయిన పనులు: 2,541
చేసిన ఖర్చు: రూ.678.76 కోట్లు
పురోగతిలో ఆగిన పనులు: 843
వీటి విలువ: రూ.316.76 కోట్లు
ప్రారంభం కాని పనులు: 1,514
వీటి విలువ: రూ.142.10 కోట్లు

బి.కొత్తకోట: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్నమయ్య జిల్లాలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే ఆగిపోగా, ఇంకా చేపట్టని పనుల నిధులు మురిగిపోయే పరిస్థితి నెలకొంది. జిల్లా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడం కోసం గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇతోధికంగా నిధులు ఇచ్చారు. వాటిని సద్వినియోగం చేసేందుకు అధికార యంత్రాంగం కృషి చేసింది. అయితే పనులు సాగుతుండగా ప్రభుత్వం మారడంతో ఈ ప్రభావం అభివృద్ధిపై చూపుతోంది. రూ.458 కోట్ల పనులు ప్రశ్నార్థకంగా మారాయి. అసంపూర్తి పనులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం చేపట్టిన పనులను పూర్తి చేయించాల్సిన అవసరం ఉన్నప్పటికి ప్రభుత్వం ఈ పనులపై శ్రద్ధ చూపే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రభుత్వం అభివృద్ధి పనులు కొనసాగించలేని పక్షంలో ప్రజలకు అసౌకర్యాలు కలగడమేకాక నిధులు నిష్ఫలమయ్యే ప్రమాదం ఉంది.

- రూ.1,163 కోట్లతో పల్లె ప్రగతికి 2019–2024 మధ్య కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జిల్లాకు ఇబ్బడి ముబ్బడిగా నిధులు మంజూరయ్యాయి. వివిధ పథకాలు, గ్రాంట్లు కింద రూ.1,163 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో గత ప్రభుత్వ ప్రాధాన్యాలైన కార్యక్రమాలు, అభివృద్ధి పనులే కాక ప్రజలకు అవసరమైన సిమెంటు రోడ్లు, మురికినీటి కాలువలు, కల్వర్టులు, తారురోడ్లు, ప్రహరీలు, ఇంటర్నల్ సీసీరోడ్లు, అప్రోచ్‌రోడ్లు, భవనాలు తదితర పనులకు నిధులు అందించారు. ఈ నిధులతో ఐదేళ్లలో మంజూరైనప్పటి నుంచే పనులు మొదలు పెట్టారు. ఈ నిధులతో గతంలో పల్లెల్లో ఎన్నడూ జరగనంత అభివృద్ధి కళ్లకు కనిపించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ పాలన పల్లె ముంగిటకు తెచ్చారు. పాలనా వికేంద్రీకరణ జరిగి ప్రజలవద్దకే సేవలను అందించారు. మెరుగైన వైద్య సేవలు, వ్యవసాయ రైతాంగానికి అందుబాటులో వ్యవసాయ అధికారులను తేవడం కోసం సచివాలయ భవనాలు, వెల్‌నెస్ కేంద్రాలు, రైతుభరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీ భవనాలను మంజూరు చేసి నిధులిచ్చారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా జిల్లాను ప్రగతి పథంలో నడిపించారు. ఐదేళ్లలో మంజూరైన నిధులతో రూ.678 కోట్లను పూర్తిస్థాయిలో ఖర్చు చేశారు. మిగిలిన నిధులు అసంపూర్తి, ప్రారంభంకాని పనుల వల్ల మురిగిపోతున్నాయి.

ప్రభుత్వానికి నివేదన

జిల్లాలో ఆగిపోయిన అభివృద్ధి పనుల వివరాలు, చేపట్టాల్సిన పనుల వివరాలతో ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నాం. ఈ నివేదిక వెళ్లాక ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. అంతవరకు పనులపై ఏ నిర్ణయం తీసుకోవడం జరగదు. అభివృద్ధి పనులు ఏఏ స్థాయిలో నిలిచిపోయాయి, వాటి పూర్తి గురించిన వివరాలు పంపుతున్నాం.

–దయాకర్‌రెడ్డి, డీపీఆర్ ఇంజినీరింగ్ అధికారి

ఇంకా స్పష్టత లేదు

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రూ.316 కోట్ల పనులు అసంపూర్తిగా ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. ప్రభుత్వ ప్రాధ్యాన్యతలే మిటో స్పష్టం కాలేదు. మంజూరై వినియోగం కాని నిధులపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు. మధ్యలో ఆగిన పనులను రద్దు చేస్తే పనులు చేసిన కాంట్రాక్టర్లు నష్టపోవడంతోపాటు ప్రభుత్వ నిధులు వృథా అవుతాయి.

జిల్లాలో అభివృద్ధి పనుల తాజా స్థితి

పథకం/పని	నిలిచిన పనులు	నిధులు	పెండింగ్ పనులు	నిధులు (కోట్లలో)
జీజీఎంపీ	240	రూ.8.69	647	రూ.15.76
ఎంపీల్యాడ్స్	30	రూ.1.47	82	రూ.3.43
డీఎంఎఫ్	2	రూ.1.41	17	రూ.1.46
సీఎస్ఆర్	10	రూ.1.43	33	రూ.1.70
సీఎండీఎఫ్	6	రూ.0.15	1	రూ.0.05
పీఆర్ఆర్	1	రూ.1.04	1	రూ.1.00
పీఎంజీఎస్‌వై	2	రూ.4.44	6	రూ.10.45
ఎన్ఆర్‌జీఎస్	–	–	32	రూ.2.91
ఎన్ఆర్‌జీఎస్	59	రూ.2.16	177	రూ.9.91
ఈఏపీ	250	రూ.234.00	23	రూ.28.23
జీఎస్‌బీ	76	రూ.33.13	–	–
ఆర్‌బీకే	61	రూ.14.60	–	–
వైఎస్ఆర్‌హెచ్‌సీ	57	రూ.11.85	–	–
డిజిటల్ లైబ్రరీ	25	రూ.4.16	206	రూ.32.96
బీఎంసీయూ	64	రూ.11.01	169	రూ.27.99
ఇతర గ్రాంట్లు	2	రూ.1.77	20	రూ.6.20

నేడు రాజంపేటలో మినీ జాబ్‌మేళా



రాయచోటి (జగదాంబసెంటర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్, జిల్లా ఉపాధి కార్యాలయం, డీఆర్‌డీఏ సీడప్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ రాజంపేటలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్‌లో మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు అన్నమయ్య జిల్లా ఉపాధి అధికారి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలో జూనియర్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్, టాటా క్యాపిటల్ కంపెనీలో లోన్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఇతర వివరాలకు 8897776368 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

జిల్లా విద్యాశాఖాధికారిగా సుబ్రమణ్యం



రాయచోటి: అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారిగా కె.సుబ్రమణ్యంను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా డీఈఓల బదిలీలలో భాగంగా గురువారం అన్నమయ్య జిల్లా నూతన డీఈఓగా ఆయనను నియమించారు. చిత్తూరు జిల్లా కార్వేటినగరం డైట్ కళాశాలలో సీనియర్ అధ్యాపకునిగా పనిచేస్తున్న సుబ్రమణ్యం పదోన్నతిపై జిల్లా విద్యాశాఖాధికారిగా రానున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జి డీఈఓగా పనిచేస్తున్న శివప్రకాష్‌రెడ్డి రాయచోటి డిప్యూటీ డీఈఓగానే కొనసాగనున్నారు. కాగా, మదనపల్లి డిప్యూటీ డీఈఓగా పని చేస్తున్న ఎస్. పురుషోత్తంను బాపట్ల డీఈఓగా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. ఆయన స్థానంలో బాపట్ల డిప్యూటీ డీఈఓగా పనిచేస్తున్న కె.వి.ఎస్ ప్రసాద్‌ను మదనపల్లె డిప్యూటీ డీఈఓగా నియమించారు.

పాఠశాలలకు నిధుల విడుదల

- 30 మండలాల్లోని 2112 పాఠశాలలకు రూ.4.59 కోట్లు కేటాయింపు
- మొదటి విడతగా రూ.2.9 కోట్లు మంజూరు
- ఎమ్మార్సీలకు రూ.39 లక్షలు

రాయచోటి: ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లాలోని 30 మండలాల పరిధిలో ఉన్న 2112 పాఠశాలలకు 4 కోట్ల 59 లక్షల 45 వేల రూపాయల నిధులను కేటాయించింది. ఈ మేరకు ఈనెల 23వ తేదీన 50 శాతం నిధులను విడుదల చేస్తూ జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి ఆదేశాలు అందాయి. ఈ నిధులను పాఠశాలల నిర్వహణ ఖర్చులకు కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 50 శాతం నిధుల కింద 2 కోట్ల 29 లక్షల 725 రూపాయల మంజూరుకు ఆదేశాలు ఇచ్చింది. మిగిలిన నిధులను కూడా త్వరలోనే విడుదల చేస్తామని పేర్కొంది. రెండు, మూడు రోజుల్లో నిధులు సంబంధిత పాఠశాలల యాజమాన్య సంఘాల ఖాతాలకు జమ అవుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎమ్మార్సీలకు రూ.39లక్షలు..

జిల్లాలో 2112 పాఠశాలలతో పాటు మండల కేంద్రాల్లో ఉన్న ఎమ్మార్సీల నిర్వహణకు ఒక్కొక్క ఎమ్మార్సీకి ఒక లక్షా 30 వేల రూపాయల వంతున రూ.39 లక్షలను విడుదల చేసింది. ఇందులో బోధనోపకరణాల తయారీ రూ.30 వేలు, టీఎల్ఈ, టీఎల్ఎం లకు రూ.30 వేలు, సమావేశాలు, రవాణా ఖర్చులకు రూ.30 వేలు, స్టేషనరీ, మైనర్ రిపేర్లకు రూ.40 వేల వంతున రూ.1.30 లక్షలు మంజూరు చేశారు.

మంజూరు ఇలా..

జిల్లాలోని పాఠశాలల వనరుల అభివృద్ధికి గుణాత్మక విద్య పెంపొందించడానికి పాఠశాలలకు కాంపోజిట్ నిధులను సమగ్ర శిక్షణ నుంచి మంజూరు చేస్తుంటారు. వీటితో పాటు పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, చిన్న చిన్న మరమ్మతులు, విద్యార్థుల్లో గుణాత్మక విద్య పెంపొందించడానికి అవసరం అయిన బోధనోపకరణాల తయారీ తదితరాల కోసం ఈ నిధులను వినియోగించుకోవచ్చు. పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులను మంజూరు చేశారు. పీఎం శ్రీ పథకానికి ఎంపికైన పాఠశాలలు, కేజీబీవీ విద్యాలయాలు, జూనియర్ కళాశాలలు, వివిధ సొసైటీల ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలను ప్రస్తుతం ఈ నిధుల నుంచి మినహాయించారు. వాటికి అవసరమైన నిధులను ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించనుంది.

రెవెన్యూ సేవల్లో వేగం, పారదర్శకత పాటించాలి

మదనపల్లె డివిజన్‌స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ శ్రీధర్



మదనపల్లె డివిజన్ రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

మదనపల్లె: ప్రజల కోసం ఉన్న వ్యవస్థ రెవెన్యూశాఖ అని, ఉద్యోగులందరూ జవాబుదారీతనంతో పనిచేస్తూ, పనితీరు మెరుగుపరచుకుని, సేవల్లో వేగం, నాణ్యత, పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ అన్నారు. గురువారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమీక్షా సమావేశానికి కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసీ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా సర్వే అధికారి భరత్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో ముఖ్యమంత్రి, సీసీఎల్ఏ కార్యాలయాలు, పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం, ఫ్రీహోల్డ్ రిజిస్ట్రేషన్స్ పరిశీలన, హైకోర్టు, ఆర్‌టీఐ, జాతీయ, మానవ హక్కులు, లోకాయుక్త కమిషన్ కేసులు, అభివృద్ధి కార్యక్రమాల్లో భూసేకరణ, అలియనేషన్ ప్రతిపాదనలు, నాలా కేసులు, డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు, అమలు, ఓటరు జాబితా సవరణ తదితర 27 అంశాలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ సిబ్బంది ప్రజలతో మమేకమై, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ చట్టప్రకారం పనిచేయాలన్నారు. మదనపల్లె మున్సిపాలిటీలో మురుగునీటి శుద్ధి కార్యక్రమం నిమిత్తం భూసేకరణలో అడ్డంకులు తొలగించుకుని వేగవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు, వీఆర్‌ఓ, వీఆర్ఏలు, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

రాయచోటి: జిల్లాకు సంబంధించి స్వర్ణాంధ్ర-2047లోని లక్ష్యాలను సాధించేందుకు అధికారులందరూ కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ స్వర్ణాంధ్ర-2047పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ సత్యనారాయణరావు, సీపీఓ వెంకట్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అక్రమ బాటలో గంజాయ్!

- గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యవహారం
- కళాశాలలు, హాస్టళ్ల విద్యార్థులే లక్ష్యంగా కొనసాగుతున్న దందా
- గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ



సాక్షి రాయచోటి: అన్నమయ్య జిల్లాలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అక్రమ రవాణా సాగుతోంది. మత్తు పదార్థాలతోపాటు మద్యానికి బానిసలైన యువతను, విద్యార్థులను టార్గెట్ చేసుకుని అక్రమార్కులు దందా సాగిస్తున్నారు. పోలీసులు అప్పడప్పుడు కేసులు నమోదు చేస్తున్నా అప్పటివరకు తగ్గినట్లు కనిపించినా మళ్లీ యథావిధిగా కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే గంజాయి మత్తుకు అలవాటు పడినవారు ఏకంగా ఆ మత్తులో విచక్షణారహితంగా ప్రవర్తిస్తుండడం ఆందోళన కలిగించే పరిణామం. ప్రధానంగా మదనపల్లె, పీలేరు, రైల్వేకోడూరుతోపాటు రాజంపేట తదితర ప్రాంతాలలో గంజాయి సరఫరా సాగుతున్నట్లు తెలుస్తోంది.

విశాఖ టు అన్నమయ్య

రాయలసీమతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడా గంజాయి సాగు కావడం లేదు. అయితే విశాఖపట్టణం, మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఇతర గిరిజన ప్రాంతాల నుంచి వైఎస్సార్‌తోపాటు అన్నమయ్య జిల్లాకు గంజాయి సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది. కొంతమంది ఏజెంట్ల ద్వారా మత్తు పదార్థాలను తీసుకొచ్చి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా గతంలో ఆన్‌లైన్ ద్వారా ఇక్కడికి తెప్పించి క్రయ విక్రయాలు సాగించిన నేపథ్యంలో పోలీసులు చర్యలు చేపట్టడంతో ఆ వ్యవహారాలకు ఫుల్‌స్టాప్ పడింది. ఎలాగోలా కొంతమంది సరుకులు తీసుకొచ్చి గుట్టుచప్పుడు కాకుండా మత్తుకు బానిసలైన వారి చేతుల్లో పెడుతున్నారు.

మత్తు కోసం అగచాట్లు

జిల్లాలో కొంతమంది యువత మద్యం, గంజాయితోపాటు మెడికల్ షాపుల్లో కొన్ని మత్తు పదార్థాలు తెచ్చుకుని వాడుతున్నారు. కలికిరి ప్రాంతం నుంచి గంజాయితోపాటు ఇతర మత్తు పదార్థాలు పీలేరుకు వస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో కలకడ నుంచి సరుకు వస్తుండగా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. అయితే చాలామంది జిల్లాలోని పలు మందుల దుకాణాల నుంచి మత్తు మందులను తెచ్చుకుని బానిసలవుతున్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి.

విద్యార్థులే లక్ష్యంగా...

జిల్లాలో విద్యార్థులే లక్ష్యంగా గంజాయి చిన్నచిన్న ప్యాకెట్ల ద్వారా తీసుకొచ్చి అందజేస్తున్నారు. ప్రధానంగా హాస్టళ్లు, ఇంజినీరింగ్ కళాశాలలు, ఇతర యూనివర్సిలు ఉన్న ప్రాంతాల్లో కూడా సైలెంట్‌గా వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. కొన్ని ప్రాంతాలను ఎంచుకుని విద్యార్థులకు అందించడం, నిర్జన ప్రదేశాల్లో మత్తు పదార్థాలు సేవించడం కొనసాగుతోంది. ఇటీవల మదనపల్లె పట్టణంలోని స్లమ్ ఏరియాలో కొంతమంది మత్తు పదార్థాలకు అలవాటుపడడంతో ఇదే అదనుగా భావించి ఆగంతకులు తమ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. ప్రస్తుతం గంజాయి కూడా నిత్యకృత్యంగా మారినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా మదనపల్లె కేంద్రంగా గంజాయి సరఫరా ఎక్కువగా ఉన్నట్లు ఇటీవల పోలీసులు పట్టుకున్న గంజాయి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. మదనపల్లె సబ్ డివిజన్‌తోపాటు రైల్వేకోడూరు, పీలేరు ప్రాంతాల్లో సుమారు 40–50 మందిని నాలుగైదు నెలల వ్యవధిలో అరెస్టు చేసి భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ

అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గంజాయి రవాణాపై సీరియస్‌గా ఉన్నారు. ఇటీవల మదనపల్లె, పీలేరు ప్రాంతాల్లో గంజాయి విస్తరణపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో నమోదైన కేసుల వివరాలతోపాటు అనుమానితులు, సరఫరా చేసే వారి వివరాలపై ఆరా తీయడంతోపాటు కూకటి వేళ్లతో పెకలించాలని ఆదేశాలు ఇచ్చారు. గురువారం పీలేరుకు స్వయంగా ఎస్పీ వెళ్లి ఆయా విద్యార్థుల కుటుంబాలను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంజాయి మూలాలను తుడిచిపెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది.

పీలేరులో విద్యార్థుల మృతి కలకలం

జిల్లాలోని పీలేరులో ఇద్దరు ఇంటర్ విద్యార్థులు రైలు కిందపడి చనిపోయిన ఘటన కలకలం రేపుతోంది. ఎందుకంటే ఇటీవల పీలేరులోని కొన్ని ప్రాంతాలను టార్గెట్ చేసుకుని గంజాయి ప్యాకెట్ల సరఫరా సాగుతోంది. అయితే ఇద్దరు విద్యార్థులు రైలు పట్టాలపై విగత జీవులుగా పడి ఉండడం గంజాయి మత్తులో సంఘటన అనే కోణంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్క పీలేరులోనే కాకుండా చుట్టు పక్కల మండలాలతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో గంజాయి విస్తరిస్తుండడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

గంజాయి స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం: జిల్లా ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

పీలేరు రూరల్: గంజాయి స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక సీఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పీలేరు పట్టణంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు కిరణ్‌కుమార్, యాసిన్ గంజాయి మత్తులో రైలు కిందపడి మృతి చెందారన్నారు. పట్టణంలోని విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రవర్తన, గంజాయి వాడకంపై ఆరా తీసినట్లు చెప్పారు. అలాగే మెడికల్ షాపులు, చిల్లర దుకాణాల్లో జిల్లా వ్యాప్తంగా గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గత పది నెలల్లో కంటే ఈ మూడు నెలల్లో గంజాయి కేసులు అధికంగా నమోదయ్యాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించి తమ పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. త్వరలో మన ఊరికి మన పోలీస్ కార్యక్రమం చేపడతామని తెలిపారు. అనంతరం మృతుల కుటుంబాలను పరామర్శించారు. సీఐ యుగంధర్, ఎస్ఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

క్లుప్తంగా

తాళం వేసిన ఇంటికి కన్నం

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని రాఘవ రాజపురం గ్రామం జాతీయ రహదారిలో తాళం వేసిన ఇంటికి దొంగలు బుధవారం అర్ధ రాత్రి కన్నం వేశారు. ఈదర పార్థసారధి తన కుటుంబంతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి గేటు, వాకిలి తాళాలు పగులగొట్టి లోప లికి చొరబడ్డారు. బీరువా తాళం పగలగొట్టి రూ.2.50 లక్షల విలువ చేసే బంగారు వస్తు వులు, రూ.38 వేల నగదు చోరీ చేశారు. ఈ విషయమై గురువారం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి


మృతి చెందిన క్రిష్ణయ్య

కలికిరి : కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధ వారం రాత్రి మండ లంలో చోటు చేసు కుంది. పోలీసుల కథనం మేరకు వివ రాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా సోమల మండలం పి.చెరుకువారిపల్లికి చెందిన కోటగుండ్ల క్రిష్ణయ్య(27) కలకడ టమాట మార్కెట్‌కు వెళ్లాడు. రాత్రి 10.30 గంటలకు తన ద్విచ క్రవాహనంలో కలకడ నుంచి కలికిరి వైపు వస్తుండగా.. మహల్‌కు చెందిన షర్ఫుద్దీన్ తన కారులో వస్తూ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం పూర్తిగా ధ్వంసం కాగా క్రిష్ణయ్యకు తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రున్ని పీలేరు ప్రభుత్వాసుప త్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందు తున్నా పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందాడు. సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు హెచ్‌సీ రఫీ పీలేరు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

కాపర్ దొంగలు.. రైతుల బెంబేలు

- వరుస చోరీలతో భారీగా నష్టం
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



పోలీసులు స్వాధీనం చేసుకున్న వైరు (ఫైల్), దొంగల నుంచి రైతులు స్వాధీనం చేసుకున్న బైక్

ఖాజీపేట : ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే రైతులకు కాపర్ వైర్‌ల చోరీలతో కంటి మీద కునుకు లేకుండా పోతోంది. ఒక రోజు ఒక ప్రాంతంలో.. మరొక రోజు మరో చోట దొంగతనం జరుగుతోంది. ఇలా వరుసగా దాదాపు 200 మోటార్ల వైరు చోరీ సం ఘటనలు జరిగాయి. కాపర్ వైర్లతో మోటార్లు, కనిపిం చిన వస్తువులు, గొర్రెలను సైతం అపహరిస్తున్నారు. దీంతో ఇటు సాగు, మరొక వైపు మోటార్లకు కాపలా కాయలేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

రాత్రి వేళలో..

ఖాజీపేట మండలంలో అధికంగా వరి సాగుతో పాటు ఆరుతడి పంటలు సాగు చేస్తున్నారు. కేసీ కాలువకు నీరు రావడంతో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. ఏటూరు, అచ్చనపల్లె, మిడుతూరు, సన్నపల్లె, త్రిపురవరం, కొమ్మలూరు గ్రామాల్లో పం టల సాగు అధికంగా ఉంది. కుందూ, పెన్నా నదీ పరీవాహక ప్రాంతాలు కాబట్టి నీటి లభ్యత బాగుం ది. అందుకే వరిసాగు అధికంగా చేశారు. తుడుమల దిన్నె, కూనవారిపల్లెతోపాటు పలు గ్రామాల్లో ఆరు తడి పంటలతోపాటు పూల తోటలు సాగు చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో దొంగలు రాత్రి వేళల్లో రైతుల మోటార్లు లక్ష్యంగా చేసుకుని కాపర్ వైర్లు చోరీ చేస్తున్నారు. మోటారు దగ్గర నుంచి మెయిన్ లైన్ వరకు ఉన్న వైరును కట్ చేయడం, అక్కడే ఆ వైరుపై భాగం తొలగించి, అందులోని కాపర్ వైర్లను చోరీ చేస్తున్నారు. ఒక్కొక్క మోటారు వద్ద కనీసం 15 మీటర్ల నుంచి 30 మీటర్ల వైరు ఉంటుంది.

ఆరు నెలల్లో..

రైతులు కొత్త కాపర్ వైరు తీసుకోవాలంటే మీటరు రూ.150కు లభిస్తోంది. మోటారు చోరీ అయితే సుమారు రూ.35 వేలు నష్టపోవాల్సి వస్తోంది. గడి చిన 6 నెలల్లో అచ్చనపల్లె గ్రామంలో 50 మోటార్ల వైరు, ఏటూరులో 30 మోటార్ల వైరుతోపాటు ఏడున్నర హెచ్‌పీ హార్స్‌పవర్ మోటార్లు రెండు, మిడుతూరులో 20 మోటార్ల వైర్, సన్నపల్లెలో 45 మోటార్ల వైర్లు పోయాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. వైరు పోతే ఒక రైతు తిరిగి సుమారు రూ.4 వేల నుంచి 5 వేలు ఖర్చు చేసుకో వాల్సి వస్తోంది. పంటలు సాగులో ఉన్నప్పుడు మోటారు మార్పిడి చేయాలన్నా, వైర్ల కనెక్షన్ తీసుకోవాలన్నా చాలా ఇబ్బందులు ఉంటాయని రైతులు అంటున్నారు.

నిఘా పెట్టిన అన్నదాతలు

కాపర్ వైరు చోరీల విషయంలో రైతులు నిఘా ఉం చారు. అచ్చనపల్లె సమీపంలో బుధవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వచ్చి రోడ్డుపై పెట్టారు. మోటారు వద్దకు వారు వెళ్లి వైర్లు కట్ చేయడాన్ని అక్కడ ఉన్న రైతులు గమనించారు. వారు వెంటనే గ్రామంలోని రైతులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడికి చేరుకుని పట్టుకునే ప్రయత్నం చేశారు. దొంగలు పరారు కావడంతో బైక్ స్వాధీనం చేసుకు న్నారు. పొలంలో ఉన్న కాపర్ వైర్‌ను తీసుకుని పోలీ సులకు అప్పగించారు.

రైతుల ఫిర్యాదు

సన్నపల్లె, ఏటూరు, మిడుతూరు, అచ్చనపల్లె గ్రామాలకు చెందిన సుమారు వంద మంది రైతులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. తమ గ్రామాల్లో చోరీ సంఘ టనపై సీఐకి వివరించారు. కేబుల్‌వైర్‌తోపాటు మోటార్లు పోయిన రైతులు ఫిర్యాదు చేశారు. 10 పొటేళ్లు, మేకలు పోయాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ముఠా ఎక్కడ?

చోరీలకు పాల్పడుతున్న వారు అందరూ కాపర్ వైర్ లను ఒక ముఠాకు చెందిన వ్యక్తులకు అమ్ముతు న్నట్లు తెలుస్తోంది. వారే వీరిని ప్రోత్సహిస్తున్నట్లు అర్థం అవుతోంది. ఖాజీపేట, ప్రొద్దుటూరు, మైదు కూరుకు చెందిన వారి వద్ద అమ్ముతున్నట్లు సమా చారం. అమ్మకం దార్లు, చోరీలో పట్టుబడ్డ వారిపై పోలీసులు విచారణ జరిపితే.. దొంగల గట్టు వీడు తుందని రైతులు అంటున్నారు. ఇలాంటి సంఘట నలు జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకో వాలని వారు కోరుతున్నారు.

కఠినంగా వ్యవహరించాలి



పంట పొలంలోని మోటార్ కాపర్ వైర్ల చోరీలు మా ప్రాంతాల్లో అధికమవుతున్నాయి. నా మోటరు వైరు రెండు సార్లు చోరీ చేశారు. పం టలు సాగులో ఉన్నప్పుడు మోటారు లేకపోతే చాలా కష్టంగా ఉంటుంది. చోరీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

\- బి.చెన్నసుబ్బారెడ్డి, రైతు, అచ్చనపల్లె

మళ్లీ ఏర్పాటు చేసుకోవాలంటే కష్టం



పొలంలో ఉదయం నుంచి కష్టపడి పని చేస్తాం. రాత్రి వేళలో పొలంలోని కేబుల్ వైర్లు, మోటార్లు చోరీ చేస్తున్నారు. తిరిగి ఏర్పాటు చేసుకోవాలంటే చాలా కష్టంగా ఉంది. పోలీసులు కఠినంగా వ్యవహరించి, సమస్యలు లేకుండా పరిష్కరించాలి.

\- బి.రామిరెడ్డి, రైతు, అచ్చనపల్లె

నిద్ర కరువు



గ్రామ అవస రాలకు ఉపయో గపడే గ్రామ పం చాయతీ మోటారు కాపర్ వైర్లను దొం గలు వదలడం లేదు. రోడ్డుకు దగ్గరగా ఉన్న మోటార్ల వైర్లను కట్ చేసి, రైతులకు నిద్రలేకుండా చేస్తున్నారు.

\- నరసింహారెడ్డి, రైతు, అచ్చనపల్లె

నిఘా ఉంచాం

కాపర్ వైరు చోరీల సం ఘటన మా దృష్టికి వచ్చింది. దీనిపై ఇప్పటికే నిఘా ఉంచాం. ప్రత్యేక టీమ్ ఈ విషయం కోసమే పని చేస్తోంది. దొంగలను పట్టుకుని పూర్తి స్థాయిలో రికవరీ చేస్తాం, రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం.

\- మోహన్, సీఐ, ఖాజీపేట

ఆటో ఢీకొని దంపతులకు తీవ్ర గాయాలు


గాయపడిన లీలావతమ్మ

రామసముద్రం : ఆటో ఢీకొని దంపతులు తీవ్రంగా గాయపడిన సంఘటన రామస ముద్రం మండలంలో గురువారం చోటుచేసు కుంది. మండలంలోని మినికి పంచాయతీ గుంతవారిపల్లెకు చెందిన దంపతులు గోవిం దరెడ్డి, లీలావతమ్మ పుంగనూరుకు వెళ్లి దీపావళి పండుగకు సరుకులు తెచ్చేందుకు ద్వి చక్రవాహనంలో బయలుదేరారు. మార్గంమ ధ్యలోని కొత్తూరు క్రాస్ వద్ద వేగంగా వస్తున్న ఆటో వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో గోవిందరెడ్డి, లీలావతమ్మ తీవ్రంగా గాయ పడగా, స్థానికులు 108లో పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్ తో రైతు మృతి


వెంకట నారాయణ (ఫైల్)

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు వెం కటనారాయణ (60) గురువారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ సమీపంలో వెంకటనారా యణకు రెండున్నర ఎకరాల అరటి తోట ఉంది. రోజు మాదిరిగానే తోట వద్దకు వెళ్లాడు. అక్కడ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడిక క్కడే మృతి చెందాడు.

ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న కూటమి

- తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై నోరు మెదపడం లేదు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి : నాడు విప్లవాత్మక మార్పు లతో కళకళలాడిన సర్కారు బడులు.. నేడు కూటమి ప్రభుత్వ పాలనలో మస కబారుతున్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటిలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

జగనన్న పాలనలో నాడు-నేడు, ఇం గ్లిషు మీడియం వైపు అడుగులు పడ్డాయ న్నారు. సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్ తరగతి గదుల్లో ఆరవ తరగతి నుంచి ఇంటరాక్టీవ్ ఫ్లాట్ ప్యానల్స్, 8వ తరగతికి వచ్చే సరికి ట్యాబ్‌ల పంపిణీ, విద్యాకానుక, రోజుకో మెనూ, గోరు ముద్ద ఇలా పేద పిల్లల తలరాతలను మార్చే చదువులను అందిం చడానికి ఎన్నో కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేశారన్నారు. నాడు-నేడుతో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడం జరిగిం దన్నారు. అయితే కూటమి పాలనలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ అధ్వానం గా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుచోట్ల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపడం మానే స్తున్నారని, ఫలితంగా ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు తూతూ మంత్రంగా ఉండటం తో బోధన అస్తవ్యస్తమైందన్నారు.

పథకాలు అందక ఆందోళనలో విద్యార్థులు

పిల్లలు, వారి తల్లిదండ్రులను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని ఆయన విమర్శించారు. తల్లికి వందనం కాదని.. ఆ పథకంపిల్లలు, తల్లులకు పంగనామం అన్నట్లుగా ఉందని దుయ్యబట్టారు. అధికారంలోకి రాగానే అందరికీ రూ.15 వేల చొప్పున ఎందరు పిల్లలు ఉంటే.. అంత మందికి ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించి ఇప్పటి వరకు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను కూటమి ప్రభుత్వం త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కళాశాల ఫీజు, హాస్టల్, మెస్ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు సతమత మవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండి ఉంటే.. సక్రమంగా అమ్మఒడి అం దేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, విద్యా దీవెనలకు డబ్బులు నేరుగా తల్లుల ఖాతాలలో వేసే వారంటూ విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు బాహాటంగానే చెప్పుకుంటున్నారన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమం

జగనన్న పాలనలో విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశార న్నారు. జగనన్న అమ్మఒడి, జగనన్న వసతిదీవెన, జగనన్న విద్యాదీవెన ద్వారా వందల కోట్ల రూపాయలు విద్యార్థుల సంక్షేమం కోసం వ్యయం చేయడం జరి గిందన్నారు.

పెండింగ్ ఫీజు బకాయిలు క్లియర్

2017-18, 2018-19 విద్యా సంవత్స రాల్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లోని ఫీజు బకాయిలను కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెం టనే.. 2019-20 విద్యా సంవత్సరంలో విడుదల చేశారని తెలిపారు.

వసతి దీవెన పథకం ద్వారా ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజి నీరింగ్, మెడిసన్ విద్యార్థులకు రూ.23 వేల ప్రకారం అందించి విద్యార్థులకు జగన్ తోడ్పాటును అందించారన్నారు.

తిరోగమనంలో ప్రభుత్వ పాఠశాలలు

ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని పథకాల రద్దుతో పేద పిల్లల నాణ్యమైన విద్యకు గండికొడుతున్నారని ఆరోపించారు. సీఎంగా చంద్రబాబు, విద్యాశాఖ మం త్రిగా లోకేష్‌లు తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసు కువెళ్తున్నారని పేర్కొన్నారు. మీ పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలనుకుం టారు కానీ, గవర్నమెంట్ స్కూళ్లలో ఇం గ్లిషు మీడియంను వ్యతిరేకిస్తూ కోర్టులకు వెళ్లి అడ్డుకున్న తీరును ఇప్పటికీ ప్రజలు మరచిపోలేరని వారిని ఉద్దేశించి అన్నారు.

14 ఎర్రచందనం దుంగల స్వాధీనం


దుంగలు, దొంగలను మీడియా ఎదుట హాజరు పరిచిన అటవీ శాఖ అధికారులు

సిద్దవటం : సిద్దవటం రేంజ్ గొల్లపల్లె బీటులోని సాలుపెంట అటవీ ప్రదేశంలో గురువారం 14 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో కడప డీఎఫ్ఓ వినీత్‌కుమార్ వివరాలు వెల్ల డించారు. గొల్లపల్లె బీటులోని అనుమానాస్పద ప్రదే శాల్లో అటవీ శాఖ సిబ్బంది కూంబింగ్ నిర్వహిస్తుం డగా.. సాలుపెంట అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకెళ్తూ కనిపిం చారు. వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా తప్పిం చుకుని పారిపోతుండటంతో.. వెంటపడి దాడులు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఒకరు తప్పించుకుని పరారయ్యారు. అక్కడ లభించిన 14 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో చాపాడు మండలానికి చెందిన హబీబుల్లా, తమిళనాడుకు చెందిన గోపి, తీర్థగిరి ఉన్నారు. చాపాడుకు చెందిన జాకీర్ పరారయ్యాడు. ఎర్రచందనం దుంగల బరువు 384 కిలోలు ఉం డగా.. వాటి విలువ రూ.1,06,686 చేస్తోంది. పరా రైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. సమావేశంలో సబ్ డీఎఫ్ఓ బి.స్వామి వివేకానంద, రేంజర్ బి.కళావతి, డిప్యూటీ రేంజర్ కె.ఓబులేసు, ఎఫ్‌బీఓలు ఎ.మధు, విశ్వనాథ్, పెంచల్‌రెడ్డి, ఏబీఓ హైమావతి, ప్రొటెక్షన్ వాచర్‌లు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

రోజూ నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలి


సీహెచ్‌ఓలకు అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌ఓ కొండయ్య

రాయచోటి అర్బన్ : రోజూ నీటి నాణ్యత పరీక్షలను సీహెచ్‌ఓలు నిర్వహించి, ఫలితాలను యాప్‌లో అప్ లోడ్ చేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కొండయ్య అన్నారు. గురువారం పట్టణంలోని కొత్తపేట రామాపురం అర్బన్ పీహెచ్‌సీలో జిల్లాలోని ఆయు ష్మాన్ ఆరోగ్యమందిర్‌లో పని చేస్తున్న సమాజ ఆరోగ్య అధికారుల(సీహెచ్‌ఓల)కు నీటినాణ్యత పరీక్షలపై డీపీఎంఓ రియాజ్‌బేగ్ పర్యవేక్షణలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లా డుతూ గతంలో కేవలం బుధవారం మాత్రమే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించే వారన్నారు. కాగా కలె క్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుత వర్షా కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో రోజూ నీటి నాణ్యత పరీక్షలు నిర్వహిం చాల్సి ఉంటుందన్నారు. పరీక్షలలో ఎక్కడైతే నీరు కలుషితమవుతోందని తెలుస్తుందో.. అక్కడ యుద్ధ ప్రాతిపదిక కలుషిత నివారణ చర్యలు చేపట్టవచ్చు నన్నారు. కార్యక్రమంలో డీఎంఓ వేణుగోపాల్‌తో పాటు జిల్లాలోని 375 మంది సీహెచ్‌ఓలు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని దేవలంపల్లి, కోనంపేట పీహెచ్‌సీలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.కొండయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బందికి సీజ నల్ వ్యాధులు, డయేరియా, వైద్య శిబిరాలు, ఇమ్యు నైజేషన్, ఎఫ్ఆర్‌సీ, టీబీ, అన్ని రకాల కార్యక్రమా లపై పలు రకాల సూచనలు, సలహాలు ఇచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులతో ఆయన మాట్లాడుతూ మీకు సరియైన వైద్యం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు బోదనపు సిద్దయ్య, నజియా, సుమ లత, రిజ్వాన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.ప్రసాద్ యాదవ్, ఎంపీహెచ్‌సీఓ దేవాదానం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశుగణన పక్కాగా నమోదు చేయండి


నట్టల నివారణ మందు పంపిణీని తనిఖీ చేస్తున్న డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై

కలకడ : పశుగణనపై పశువైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి, పూర్తి సమా చారం నమోదు చేయాలని రాష్ట్ర పశుసం వర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై ఆదేశించారు. గురువారం అన్నమయ్య జిల్లా కలకడ మండలం కె.దొడ్డిపల్లె పంచాయతీ గోపాలపురంలో గొర్రెలు, మేకలలో చేపడుతున్న సామూ హిక నట్టల నివారణ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశువులు, గొర్రెలు, మేకలకు వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు తెలియజేయాలని వివరించారు. ప్రభుత్వం నుంచి అందే మందులు, సదుపాయాలను వివరిం చాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి కుటుంబంలో పెంచుకుంటున్న ప్రతి జంతువు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటున్న వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజే యాలని ఆదేశించారు. అన్ని వ్యాధులకు క్రిమిసంహారక మందులే వినియోగించ కుండా యాజమాన్య పద్ధతిలో చేపట్టే పొగపెట్టడం, వేడినీటితో శుభ్రం చేయ డం, ఎత్తు ప్రదేశాలలో ఉంచడం వంటివి తెలియజేయాలని సూచించారు. సీజనల్ జబ్బులకు అవసరమైన మందులు సిద్ధం గా ఉంచుకోవాలని పేర్కొన్నారు. గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఉచిత పశువైద్యసేవలు అందించాలని తెలిపారు. వర్షాకాలంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజ కళ్యాణ్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పందులను తీసుకెళ్తూ.. పరలోకానికి..

- చెట్టును ఢీకొన్న బొలెరో వాహనం
- కోడుమూరులో ఇద్దరు జిల్లా వాసుల మృతి


చెట్టుకు ఢీకొన్న బొలెరో వాహనం

వల్లూరు (చెన్నూరు) : వ్యాపార నిమిత్తం పందు లను తరలిస్తుండగా.. రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

చెన్నూరు మండలం లక్ష్మీనగర్‌కు చెందిన గం ధం శ్రీనివాసులు పందుల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన వ్యాపార రీత్యా బెం గళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తర లిస్తుంటాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం టెంపో వాహనం కర్నూలు జిల్లా కోడుమూరు నుం చి బెంగళూరుకు పందులు సరఫరా చేస్తుండగా.. కోడుమూరు హైవే ప్రాంతంలో అదుపుతప్పి చెట్టును ఢీకొంది. అందులో ప్రయాణిస్తున్న చెన్నూరు మండలం రామనపల్లెకు చెందిన దల్ల దుల్ల రామయ్య(44), చెన్నూరు, ఆళ్లగడ్డలో నివాసం ఉంటున్న బేల గుర్రప్ప(42) ఇద్దరూ అక్క డికక్కడే మరణించారు. రామయ్యకు ఇద్దరు ఆడబి డ్డలు, ఒక మగ సంతానం ఉన్నారు. రామయ్య పని చేస్తేనే కుటుంబం పూట గడిచే పరిస్థితి. రామయ్య మరణ వార్త విని రామనపల్లెలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అలాగే బేల గుర్రప్ప చెన్నూరులో నివాసం ఉంటూ ఈ మధ్యకాలంలో ఆళ్లగడ్డలో నివాసం ఏర్పరచుకొని పందుల జీవన వ్యాపారం చేస్తున్నాడు. ఈ విధంగా జీవించే క్రమం లో ఇతని మరణ వార్త విని భార్యాబిడ్డలు శోకసం ద్రంలో మునిగిపోయారు. వీరు కుటుంబాలకు ప్రభుత్వం ఏదైనా సహాయం చేసి ఆదుకోవాలని వారి గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతి చెందిన రవిశంకర్‌రెడ్డి

కమలాపురం : కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలో పందిళ్లపల్లె సమీపంలోని భైరవేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెం దాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు వివరా లిలా ఉన్నాయి. మొలకవారిపల్లెకు చెందిన సి.రవిశంకర్‌రెడ్డి (50) సిమెం ట్ పరిశ్రమలో ప్రొక్లెయిన్ ఆపరేట ర్‌గా పని చేస్తుండే వాడు. ఆయన గురువారం మధ్యాహ్నం విధులు ముగించుకుని తన బైక్‌పై ఇంటికి వస్తుండగా.. మార్గంమధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో ఆయన కాలు విరిగింది. విషయం తెలుసుకున్న స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం కడపలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెంది నట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. కాగా రాష్ట్ర ఉద్యాన శాఖ మాజీ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి రిమ్స్‌లోని మార్చురీలో ఉన్న మృతదేహాన్ని సందర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాగా మృతుడికి భార్య రమణమ్మ, కుమారులు గుణశేఖర్‌రెడ్డి, ధనుష్ కుమార్‌రెడ్డి ఉన్నారు.

బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : నగర శివారులోని చిం తకొమ్మదిన్నె మండలం ఊటుకూరు వద్ద రెండు బైక్‌లు ఢీకొని, ఇద్దరు గాయాల పాలయ్యారు. చిం తకొమ్మదిన్నె పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఊటుకూరు గ్రామం నుంచి పాన్నోలు చిన్న సిద్దారెడ్డి (50) ద్విచక్ర వాహనంపై కడపకు వెళ్తున్నాడు. అదే గ్రామానికి చెందిన మన్సూర్ అలీఖాన్(20) ద్విచక్ర వాహనంపై కడప నుంచి రాయచోటి వైపు వెళ్తున్నాడు. ఎదురెదురుగా వస్తున్న- వెళ్తున్న వీరి వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వీరిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

8న భగవద్గీత కంఠస్థ పోటీలు

కడప కల్చరల్ : తిరుమల-తిరుపతి దేవస్థానాల అనుబంధ సంస్థ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో డిసెంబరు 8న జిల్లా విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించనున్నట్లు ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపిబాబు తెలిపారు. గురు వారం ఆ సంస్థ కార్యాలయంలో ఆయన జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు కె.విజయభట్టర్, ధర్మ ప్రచార పరిషత్ ప్రతినిధి రామ మహేష్, సభ్యులు దామోదరమ్మ, డి.వెంకటరెడ్డి, చింతకుంట శివారెడ్డి, మునికుమార్‌లతో కలిసి ఈ వివరాలను తెలిపారు. పోటీల్లో భాగంగా సంపూర్ణ భగవద్గీత శ్లోకాలను విద్యార్థులు చెప్పాల్సి ఉంటుందన్నారు. 6, 7 తర గతుల విద్యార్థులను మొదటి విభాగంగా, 8, 9 తర గతుల విద్యార్థులను రెండవ విభాగంగా, ధ్యాన యోగంపై శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహిస్తామ న్నారు. 18 ఏళ్లలోపు వయసు గల విద్యార్థులను సీనియర్స్ విభాగంగా గుర్తించి.. సంపూర్ణ భగవద్గీ తపై పోటీ నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ఈ పోటీ లను హౌసింగ్‌బోర్డు కాలనీ శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఉదయం 9 గంటల నుంచి నిర్వహి స్తామని వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు.